A అడల్ట్స్ ఓన్లీ కథ!

'అక్కడికి' వెళ్లిన తరువాత ఎవరైనా చూస్తే నవ్వుల పాలవ్వనా? నగుబాటు కాదా? ఇది అక్కడికి వెళ్లిన తరువాత ఆలోచించాల్సిన విషయం.

'నాన్నా!' అంటూ రెండు కాళ్లనూ పెనవేసుకున్న 'చిరుప్రాణిని' చూసి, సుపుత్రుడిగా గుర్తించి, ఇంత తొందరగా బస్సెక్కకుండా నడచి ఇల్లు చేరుకున్నానా? ఆశ్చర్యం!

ఆలోచిస్తూ ఇంట్లోకి నడిచాను!

# అనుభవానికి అటూ ఇటూ...



చిరునవ్వుతో ఎదురొచ్చిన అర్ధాంగి నా కళ్లకు అందంగా కనిపించలేదు. ఆ చిరునవ్వులో చల్లదనం నా మనసును తాకలేదు! ఆమె జెడలో మల్లెల సువాసనను ఎందుకో ఆస్వా దించ లేకపో

ఎం.మస్తాన్ రెడ్డి

ఇప్పుడు 'ఆ కోరి క' నాలో కలిగింద ఎవరికైనా చెబితే విన్నవాళ్లు నన ) వింతగా చూడొ చ్చు!

'పెళ్లయిన వాడివి, ిల్లలు గలవాడివి, ఇదే పాడు బుద్ధి?' అని ముఖం పీ ద అనకపోయినా మ సులో అనుకోవచ్చు!

నాకు మాత్రం వారపత్రికలో ఆ సరస శృంగార కథ చదివి ప్పటి నుంచి 'ఆ అనుభవం' కావాలని అనిపిస్తోం ' జీవితంలో ఒక్కసారైనా ' అనుభవం' పొందకపోతే మగపుట్టుక పుట్టి ప్రయో నం ఏమిటి?' అనిపిస్తోంది.

జీతాలరోజు-

చేతిలోకి డబ్బులొచ్చాయి.

ఆ 'అనుభవాన్ని' ఆహ్వానిం ందుకు ఇదే మంచి తరుణం!

ఆఫీసులోంచి బయటపడడ ికి గడియారం అయిదు గంటలు కొ ాలన్న నియమం అర్థం లేనిదనిపించి !.

జీవితానికి పరమార్థం ఆ ఁ ్క 'అనుభవం'లోనే ఉందని మనసు తీ ్మనించింది!

అయిదు గంటలయింది.

ఆఫీస్ అనబడే అందమయి జైలు నుంచి విముక్తి లభించింది.

★ ★ ★

నడుస్తున్నాను.

అడుగులు పడుతున్నాయే ప్ప ఆలోచనలు రోడ్డుమీద లేవు! అవి ఆ అనుభవాన్ని' పొందే ప్రదేశాన్ని అన్వేషిస్తున్నా ు!

జీతంతో మాత్రమే జీవితా ) గడిపే నాలాంటి వాడికి అటువంటి ' నుభవం' పొందాలన్న కోర్కె పుట్టడం ( మాదకరమే! సక్రమార్జన తప్ప అక్రమ ఆదాయం లేని ఉద్యోగం!

అయినా ఇన్ని సంవత్సరాలు అటువంటి అనుభవాని. దూరంగా వుండి జీవితాన్ని ఎంత నిస్సారంగా గడిపానో ' కథ' చదివాక అర్థమయింది.

ఆ అనుభవాన్ని పొందే ప్రదేశానికి తీసుకెళ్లేందుకు 'అనుభవజ్ఞుల' తోడు అవసరమా? సన్నిహితుడైన కొలీగ్ నా కోరిక చెప్పి మార్గదర్శి కమ్మంటే?

నవ్వుతాడు! ఇంతవరకు 'ఆ అనుభవం' పొందలేదంట నన్నో పసివాడ్ని చూసినట్లు చూస్తాడు! అతడి నోట్లో రహ స్యాలు దాగవు! పైగా నా 'అను భవ రాహిత్యాన్ని' కథలు, కథలు అల్లి నలుగురికీ చెబుతాడు! నవ్వుల పాలుజేస్తాడు!

యాను.

ఆమె ముఖంలో విషాదం వి తరూపం దాల్చినట్లు... కళ్ల చుట్టూ నల్లని వల యాల్లో ఇన్నాళ్లూ నా ఆనందం చిక్కుకుని చిక్కబడి ఆమె కళ్లలోని కాంతుల్ని హరింప జేసినట్లు...

అసలు జీవితంలో 'పెళ్లి' ఓ పెద్ద పొరపాటని, అర్ధాంగి ప్రవేశంతో జీవితంలో ఆనందం అంతమైపోయినట్లు..

నా ఆలోచనలతో తనకేమాత్రం సంబంధం లేనట్లు నవ్వుతూనే కాఫీ తెచ్చింది. తరువాత స్నానం... టిఫిన్.

కొద్దిపాటి కాలం కరిగింది.

''భోజనం చేస్తారా? కాసేపు ఆగిన తరువాత చేస్తారా?'' అర్ధ జీవితం కాదు, పూర్తి జీవితాన్ని పంచుకున్న పడతి ప్రశ్న!

సోఫాలోనే మేను వాల్చి ఆఫీసు పనితో అలసి, సొలసి సొమ్మసిల్లి పోయినట్లు... మౌనం!

బదులు రాకపోవడంతో వెనుదిరిగింది.

మనసు, శరీరం, నిద్రలోకి జారుకుంటున్నాయి.

కాలనీలో ఎవరిదో పెళ్లి... శ కాలుష్యంతో చాటిచెబుతున్నారు. మేం ఇద్దరం ఒకటై సంచరించి, సంగమించి, సంసారం చేయబోతున్నామని-

రొదలో.. సినిమా పాటల సొదలో నిద్రపడుతుందా?

★ ★ ★

నడుస్తూ అశోకస్తంభం జంక్షన్ చేరుకొన్నాను!

సాయం సమయం-

ఆకాశం మబ్బుల దుప్పటి కప్పుకుని, డీజిల్ ఇంజన్ ఆటోలా అప్పుడప్పుడూ గర్జిస్తోంది! కోస్తా ప్రాంతంలో తుపాను కాబోలు!

హెచ్చరికలు లేవు! వర్షం పడిన తరువాత చెబుతారేమో వాతావరణం కేంద్రంవారు!

కాలం కలిసొస్తే కన్నెపిల్లే వెతుక్కుంటూ వస్తుందన్న సామె

## ప్రియాంక కోపం

★ వాట్ నాన్సెన్స్... నా సెక్రటరీ ప్రకాష్ దగ్గర మా ఫాదర్ లోన్ తీసుకోవడం ఏంటి?

★ మాది ఉన్నత కుటుంబం. మా డాడీ డాక్టర్.

★ పైగా రెండు హాస్పిటల్స్ వున్నాయి కూడా.

★ మిస్ వరల్డ్ క్రౌన్ చేజిక్కించుకున్న నాకు డబ్బుకి లోటేమిటి? సిల్లీగా...

★ మా ఫాదర్‌ని రిక్వెస్ట్ చేస్తే అతన్ని సెక్రటరీగా నియమించాను.

ఇవన్నీ అన్నది ఎవరో కాదండి ప్రియాంకా చోప్రా.

అవును. ప్రియాంక అసిస్టెంట్ ప్రకాష్ దగ్గర ఆమె తండ్రి లోన్ తీసుకున్నాడని అందరూ రూమర్స్ పుట్టిస్తే మండిపడ్డ ప్రియ చెప్పిన వివరాలివి. -రాధ

తలా.. వాతావరణం కూడా సహకరిస్తోంది! ఈ వాతావరణంలో ఆ 'అందమైన అనుభవం' మరింత ఆనందాన్నిస్తుంది.

నడుస్తున్న ప్రాంతం నాకు బాగా సుపరిచితం!

నిక్కర్లేసుకునే వయసులో రకరకాల జెండాలు పట్టుకుని బోలెడన్ని పార్టీల ప్రచారానికి తిరిగిన ప్రాంతం! ఇన్నేళ్ల తరువాత 'తీయని అనుభవం' కోసం అ గులేస్తున్నాను!

పగటి నిద్ర, రాత్రుల జాగరణలతో అలసిన ముఖాలతో 'అందాలు' వేలాడుతున్న రెండు మూడు గుమ్మాలు దాటాను.

నా ముఖంలోని 'అన్వేషణ'ను ఎలా కనిపెట్టాడో ఏమో! నలిగిన ప్యాంటూ, ఎర్రని బనియన్ ధరించిన ఓ కుర్రాడు నాకు దగ్గరగా వచ్చి నా చెవిలో గొణిగాడు!

అదే నాకు కావలసిన సమాచారంలాంటి శుభవార్త!

మౌనంగానే వాడివైపు చూశాను.

మౌనం అర్ధాంగీకారంలాగ కాక పూర్తి సమ్మతంగా భావించి వాడు ముందుకు నడిచాడు. వాడి వెంటే నేను...

బోగన్‌విల్లియా తీగెలు రంగు రంగుల పూలతో ఇంద్రధనుస్సుల్లా అల్లుకున్న ఇంటి ముందు ఆగి నన్ను చూసి చేయి చాపాడు. జేబులోంచి ఓ పది రూపాయల నోటు తీసి వాడి చేతిలో పెట్టాను.

ఓ చిరునవ్వు నామీదికి విసిరి, ఆ ఇంటి కాలింగ్‌బెల్ నొక్కి, నన్ను లోపలికి వెళ్లమన్నట్లు చూసి తను బయటకు వెళ్లిపోయాడు.



మెట్లెక్కి హాల్లోకి నడిచాను.

''పానశాల లేని దేదైన నేమి బడియు, గుడియు సర్వమ్మొక్కటే లెమ్ము!''

చేతిలో మధువుతో, ఒడిలో మగువతో ఉన్న ఉమర్‌ఖయామ్ పెయింటింగ్! గోడకు అతుక్కుని వుంది.

చక్కటి వ్యాఖ్య!

ఆనందమే జీవిత పరమార్థమని చెప్పే భంగిమ!

శరీరంలో సన్నటి వణుకు ప్రారంభమయింది!

నేను చెడిపోవడం లేదు కదా?

వెనక్కి వెళ్లిపోతే... ససేమిరా అంటుంది మనసు. కాళ్లు అయస్కాంతానికి అతుక్కున్న ఇనుపముక్కల్లా కదలడం లేదు!

కాసేపు గదిని పరిశీలించి ఎదురుగా వున్న సోఫాలో కూర్చున్నాను. శరీరంలో వణుకు తగ్గలేదు. చూపుల్ని మరోసారి హాల్లోకి విసిరాను. ఇంద్రభవనంలా కాకపోయినా, ఇల్లు ఇంత అందంగా కూడా అలంకరించవచ్చు! అని చాటి చెబుతోంది.

అవును మరి నెలకు మూడొందల యాభై రూపాయలు చెల్లించే నా అద్దె కొంప కాదు కదా ఇది! చీమిడి ముక్కుతో, మాసిన బట్టలతో, ఇల్లు పీకి పందిరేసే నా పిల్లలు

లేరు కదా యిక్కడ!

బియ్యం, కిరోసిన్ నిండుకున్న యని నిరాశతో నిట్టూర్చి నన్ను నిందించే అర్ధాంగి లేదుకదా యిక్కడ!

ఆలోచనలు ఆగిపోయాయి!

పక్కగదిలోంచి తెర తొలగిం కుని ఓ లతాంగి..! కాదు, ఓ మెరుపు తీగె నా కళ్ల ముందు నిల్చుంది!

యవ్వనంలో అవయవ బింకా ఎక్కడ ఏ మేరకు ఉండాలో అక్కడ అలా వున్నాయి! వంటిమీద వలువలు డీలేనట్లున్నాయి! ముఖం మీద మెరిసి విరిసిన చిరునవ్వు చెరగడం లేదు!

రెప్పవాల్చడం మరచి ఆమెనే స్తున్నాను!

నా కళ్లలోని కోర్కెను అర్థం సుకుంది! కళ్లూ, వళ్లూ కదిలిస్తూ వచ్చి పక్కన కూర్చుంది!

నా వంట్లో వేడి కోర్కెల ప్రవా హమై...

వంట్లోని వేడిని కళ్లలోని కాంక్ష గా చూసి నవ్వి పక్కగదిలోని మంచం చూపింది!

మంచమా అది? హంసతూ కా తల్పం!

మెరుపుతీగె కళ్లలోకి చూశాను మా ఆవిడ కళ్లలా చుట్టూ నల్లని వలయాలు లేవు. అసలు ఆకర్షణకు ఆ కళ్లే స్టేళ్లులా వున్నాయి!

ఇటువంటి రూపమే కావాలి కు!

'ఆ కథ' చదివినప్పటి నుంచీ ఇటువంటి రూపం కోసం... ఈ రూపం తీర్చే తాపం కోసం... ఆరాటపడ తూ ఇంతకు తెగించాను నేను!

గదిలోకి నడిచాం! చల్లని పానీ యం ఏదో తాగించింది నాచేత.

కాసేపట్లో నాకు నిద్రలాంటి త్తు!

మత్తులాంటి మగత! ఆ స్థితి లో నా మనసు స్వతంత్రించింది.

నా నోటికి హద్దులేకుండా పో యింది! వాక్ప్రవాహం వెల్లువయింది!

నేనొక గ్రేడ్ వన్ ఆఫీసర్నంది! నా బాబు ఓ రియల్ ఎస్టేట్ ఓనరంది! జీవితంలో ఇంత గొప్ప అందగత్తెను చూడలేద ని! ఆమె కోసం మరో ప్రేమసౌధ్ కట్టిస్తానంది!

ఆ సంధి సమయంలో బాధ లూ, బాధ్యతలూ, కష్టాలూ, కన్నీళ్లూ..ముఖ్యంగా అప్పులు! ఏవీ గుర్తుకు రాలేదు!

మా ఇద్దరి మధ్య కొద్దిసేపు కాలం ఆగిపోయింది! కాదు కరిగిపోయింది!

పర్సులోంచి పచ్చనోట్లు చేత లు మారుతున్నప్పుడు నా చేతుల్లో చిన్న వణుకు! ఆ మెరుపు తీగెలో ఎట వంటి భావమూ లేదు. బోగన్‌విల్లియా తీగెల వరకూ వచ్చి, కాసిన్ని చిరునవ్వు లు నామీద చిలకరించి సాగనంపింది.

★ ★ ★

మూడు రోజులు గడిచాయి.

నాలో ఎక్కడో ఏదో మార్పు

అనుమానం వేసి పొందిన 'అనుభవం' గురించి నా సన్నిహితుడికి చెప్పాను.

'అనుమానం కాదు, పెనుభ యమే' అన్నాడు!

నిజంగా 'ఆ జబ్బే' అన్నాడు

భయం వేసింది! పరువేం కాను?! బతుకేం కాను? రాకూడని రోగమేమోనని రోదించాను. సన్నిహితుడి సలహా మేరకు ఓ 'స్పెషలిస్టు'ను కలిశాను.

రకరకాల పరీక్షలంటూ, అయిదారు టెస్టులు... అయిదారు నిముషాల వ్యవధిలో నల్లతేలు కాటును తలపించే రెండు ఇంజక్షన్‌లు...ఓ పక్షానికి సరిపడా పావు కేజీ మాత్రలు, ఇచ్చి మళ్లీ రమ్మన్నాడు. అప్పటికి పరీక్షా ఫలితాలు వెలువడి బతుకు బజారుకీడ్చే ఎయిడ్స్ మహమ్మారి నాకు అటాక్ అయిందీ లేనిదీ నిర్ధారించుకోవచ్చన్నాడు.

ఆ నర్సింగ్ హోమ్‌లోని నర్సులు నావైపు చూసే చూపుల్లో అసహ్యం, జుగుప్స, ఇంకా ఏవేవో భరించలేని భావాలు! తట్టుకోలేకపోయాను. కన్సల్టేషన్ ఫీజుతోపాటు టెస్టులకీ వాటికీ కలిపి కొన్ని పచ్చనోట్లు డాక్టర్ చేతిలో పెడుతుంటే... ఒళ్లు జలదరించింది. నామీద నాకే కోపం, అసహ్యం పుట్టుకొచ్చాయి.

కిరాణాకొట్టు ఓనర్ దగ్గర్నుండి, అవసరానికి ఎక్కువ వడ్డీకి అప్పులిచ్చే మా చిన్నత్త వరకూ అందరూ వరుసగా నా కళ్ల ముందు నిలబడి ఏమిటి నువ్వు చేసిన నిర్వాకం? ఈ డబ్బుతో ఆ బాకీ, నా అప్పు తీరేదిగా! అంటూ నన్ను నిలదీస్తున్నట్లనిపించింది!

ఈ అనుభవం కోసమా నేను ఉవ్విళ్లూరింది?.. ఆత్రంతో వళ్లూ..ఇల్లూ మరచి పరుగులు తీసింది.

ఇటువంటి పరిస్థితి శత్రువుకి కూడా రాకూడదు.

నో..నో... రాకూడదు మనసులో అనుకుంటున్నా బయటకు వినిపిస్తున్నట్లున్నాయి నా కేకలు!

నర్సింగ్ హోమ్ నుంచి బయటకొచ్చి..నడిచే ఓపికలేక రోడ్డు మీద వెళుతున్న ఆటోను చూసి 'ఆటో' అంటూ కేకేశాను!

★ ★ ★

''ఏవండీ! లేవండీ! నిద్రపోతూ ఆటోవాడ్ని పిలుస్తున్నారేమిటి? అయినా సాయం సంధ్య ఈ నిద్రేమిటి? లేచి భోజనం చేయండి!'' నన్ను తట్టి లేపుతోంది అర్ధాంగి!

ఉలిక్కిపడి కళ్లు తెరిచాను!

ఇంట్లో సోఫాలోనే వున్నాను!

ఎదురుగా నా మీదకు వంగి నన్ను తడుతున్న నా అర్ధాంగి.

ఆమె ముఖంలోకి నేరస్థుడిలా చూశాను! చిరునవ్వుతో నన్నే చూస్తోంది.

ఆ చిరునవ్వులో ఎన్ని మెరుపులు!

ఆ కళ్లలో ఎన్ని వెలుగులు!

ఆ చూపుల్లో ఎన్ని భావాలు!

అనురాగం, ఆప్యాయత, ఆదరణ, ఆత్మీయత..

ఈ ఆత్మీయతానురాగాలు ఆ 'లతాంగి' మోములో ఎక్కడున్నాయి? ఈ చల్లని చూపుల్లో వర్షిస్తున్న ప్రేమ...నా సుగుణాల రాశిలో అంతవరకూ నేను పరికించని కొత్తకొత్త అందాలు కనిపిస్తున్నాయి!

మరి ఆ 'అనుభవం'?

అంతా కల! జీవితంలో పీడకల! ☆




